RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

26 జూలై 2023

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 6, సంచిక :141

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## బీజేపీ వార్ రూమ్ కసరత్తు... అర్వింద్, రఘునందనరావుకు కీలక బాధ్యతలు!

**కిషన్ రెడ్డి అధ్యక్షతన వివిధ విభాగాల నాయకుల సమావేశం**

**అమిత్ షా పర్యటనను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం**

**పలువురికి బాధ్యతల అప్పగింత!**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**బీజేపీకి చెందిన వివిధ విభాగాల నేతలతో పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మంగళవారం సాయంత్రం భేటీ అయ్యారు. హైదరాబాద్ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 29న కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటన నేపథ్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. అమిత్ షా సమావేశానికి

వివరాలు 2లో..



## విదేశాంగ మంత్రిని తొలగించిన చైనా..!

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చైనా విదేశాంగ మంత్రి క్విన్ గాంగ్ చాలా రోజులుగా కనిపించడం లేదు. అధ్యక్షుడు జిన్‌పింగ్‌కి ఎంతో సన్నిహితుడైన ఆయన.. గల నెల రోజులుగా కనిపించక పోవడంతో పలు అనుమానాలు చెలరేగు తున్నాయి. ఆయన ఎక్కడికి వెళ్లిపోయా రో ఇప్పటికీ సమాచారం లేదు.

వివరాలు 2లో..

## మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు సింగపూర్ నుంచి కుట్రలు చేస్తున్నారు



- బెంగళూరులో ఏం చేసినా తమకు క్షణాల్లోనే తెలిసిపోతుందన్న డీకే
- అందుకే విదేశాల్లో కూర్చొని కుట్రలు చేస్తున్నారని వ్యాఖ్య
- వైద్య పరీక్షల కోసం సింగపూర్ కు వెళ్లిన కుమారస్వామి

వివరాలు 2లో..



**కేసీఆర్ అబద్ధాలు తప్ప నిజాలు మాట్లాడరు**

- అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి గెస్ట్ లెక్చరర్ లకు అన్యాయం చేస్తుండు
- గెస్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలి
- అరెస్ట్ చేసిన గెస్ట్ లెక్చరర్స్ ను వెంటనే విడుదల చేయాలి
- కేసీఆర్ కన్ను హైదారాబాద్ చుట్టూ పక్కల ఉన్న భూముల పై పడ్డది
- వీఆర్ఏలు సమ్మె చేస్తే ఉక్కు పాదంతో అణచి వేశారు

# ప్రశ్నిస్తే కేసీఆర్ సహించరు

### సీఎంపై ఈటల రాజేందర్ తీవ్ర విమర్శలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో కేజీబీవీలతో పాటు ఇతర గురుకులాల్లోని గెస్ట్ లెక్చరర్లకు వేతనాలు సరిగ్గా ఇవ్వడం లేదని బీజేపీ ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విమర్శలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గెస్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. గెస్ట్ లెక్చరర్లను రెన్యూవల్ చేస్తామని అసెంబ్లీలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చినా అమలుకు నోచుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. కోర్టు తీర్పును అమలు చేయకుండా సీఎం అపహస్యం చేస్తున్నారని మండిపడ్డారు.అరెస్ట్ చేసిన గెస్ట్ లెక్చరర్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఏలుబడిలో ప్రశ్నిస్తే సహించడని మండిపడ్డారు. సమ్మెలకు, సంఘాలకు ఆస్కారం లేదన్నట్టుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని ఈటల ఫైరయ్యారు. ఆర్టీసీ కార్మికులకు రెండు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయని, వీఆర్ఏలు సమ్మె చేస్తే బెదిరింపులకు

వివరాలు 2లో..

## రెండు దశాబ్దాల తర్వాత సింగపూర్ లో మహిళకు ఉరిశిక్ష అమలు


**సింగపూర్ లో చట్టాలు అత్యంత కఠినం**

**15 గ్రాముల కంటే ఎక్కువ మొత్తంలో డ్రగ్స్ రవాణా చేస్తే మరణశిక్షే!**

**30 గ్రాముల హెరాయిన్ తో పట్టుబడిన సారిదేవి దామని**

**2018లో మరణశిక్ష విధించిన సింగపూర్ కోర్టు**

**జులై 26న ఉరి అమలు**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో మరణ శిక్ష పడిన ఇద్దరు దోషులను సింగపూర్ ఈ వారం ఉరితీయనుంది. ఇందులో ఓ మహిళ కూడా ఉంది. కాగా.. సింగపూర్‌లో ఓ మహిళకు ఉరిశిక్ష అమలు చేయడం గత 20 ఏళ్లలో ఇది తొలిసారి కావడం గమనార్హం.

**బుధవారం ఒకరు.. శుక్రవారం ఒకరు..**

50 గ్రాముల హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసులో దోషిగా తేలిన 56 ఏళ్ల వ్యక్తిని ఈ బుధవారం (జులై 26) చాంగీ జైలులో ఉరితీయనున్నట్లు స్థానిక హక్కుల సంస్థ ట్రాన్స్‌ఫర్మేటివ్ జస్టిస్ కలెక్టివ్ (టీజేసీ) వెల్లడించింది. ఇక, వచ్చే శుక్రవారం (జులై 28) 45 ఏళ్ల మహిళ సారిదేవి దామనికి కూడా ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు ఆ సంస్థ తెలిపింది. 30 గ్రాముల హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసులో సారిదేవి

వివరాలు 2లో..

## విద్యాసంస్థలకు రెండు రోజులు సెలవులు

- భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లుగా వాతావరణ శాఖ హెచ్చరికలు
- బుధ, గురువారం విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వాలని సీఎం కేసీఆర్ ఆదేశాలు
- తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని విద్యాశాఖకు సూచన

వివరాలు 2లో..



## ఎలా కావాలనుకుంటే అలా పిలుచుకోండి మిస్టర్ మోదీ... కానీ మేం 'ఇండియా'నే

**ఇటీవల విపక్షాల సమావేశం**

**I.N.D.I.A పేరిట కూటమి**

**ఈస్ట్ ఇండియా కంపెనీ పేరులోనూ ఇండియా ఉందన్న మోదీ**

**మణిపూర్ లో భారతీయతను పునర్ నిర్మిస్తామన్న రాహుల్**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేంద్రంలో బీ జేపీని గద్దె దించడమే లక్ష్యంగా పదుల సంఖ్యలో పార్టీలు జట్టు కట్టిన సంగతి తెలిసిందే. (ఇండియా) పేరిట కూట మిగా ఏర్పడిన ఈ పార్టీలను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటికప్పుడు విమర్శ

వివరాలు 2లో..

## కేజ్రీవాల్ ప్రభుత్వానికి షాక్.. ఆర్డినెన్స్ స్థానంలో బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

**అధికారుల పోస్టింగ్‌పై నియంత్రణను లెఫ్టినెంట్ గవర్నర్‌కు అప్పగిస్తూ ఆర్డినెన్స్**

**త్వరలో పార్లమెంట్‌కు బిల్లు**

**సభలో బిల్లును అడ్డుకోవాలని విపక్షాలకు ఆమ్ ఆద్మీ పార్టీ విజ్ఞప్తి**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీలో అధికారుల పోస్టింగ్ పై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణను లెఫ్టినెంట్ గవర్నర్ కు అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఆర్డినెన్స్‌ను బిల్లుగా మారుస్తూ కేంద్ర

వివరాలు 2లో..

## హైకోర్టులో మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు చుక్కెదురు



- శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక చెల్లదంటూ హైకోర్టులో పిటిషన్
- అఫిడవిట్ లో తప్పుడు పత్రాలను ఇచ్చారని ఆరోపణ
- పిటిషన్ కొట్టేయాలన్న శ్రీనివాస్ గౌడ్ అభ్యర్థనను కొట్టేసిన హైకోర్టు

వివరాలు 2లో..

## వనమా వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే పదవిపై అనర్హత వేటు..

**జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా ప్రకటించిన హైకోర్టు**

- కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమాకు షాక్
- వనమా ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదని హైకోర్టు తీర్పు
- రెండో స్థానంలో ఉన్న జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా ప్రకటించిన హైకోర్టు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావుకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. వనమా ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదని సంచలన తీర్పును వెలువరించింది. అసెంబ్లీ ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచిన జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా ప్రకటించింది. 2018 నుంచి ఇప్పటి వరకు వనమా ఎమ్మెల్యే పదవీకాలం చెల్లదని స్పష్టం చేసింది.

వివరాలు 2లో..

## "కేటీఆర్ ఓ మానిప్యులేటర్"

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** :మంత్రి కేటీఆర్ ఈజ్ ఆఫ్ డూయింగ్ మానిప్యులేటర్ అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలోకి రాని పెట్టుబడులు వచ్చినట్లు, లేని ఉద్యోగాలను ఇచ్చినట్లు చెబుతున్నారని టీఎస్-ఐపాస్ కింద ప్రభుత్వం తప్పుడు సమాచారం ఇస్తోందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ చేసిన ఆరోపణలపై రేవంత్ రెడ్డి ట్వీట్టర్ వేదికగా రియాక్ట్ అవుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేస్తూ.."ఈజ్ ఆఫ్ డూయింగ్ మానిప్యులేటర్.. నన్ అదర్ దెన్ కేటీఆర్' నీకర్థమవుతుందా తెలంగాణ!!..

వివరాలు 2లో..



## 'ఈస్ట్ ఇండియా కంపెనీ' పేరులోనూ ఇండియా ఉంది..



### విపక్ష కూటమిపై మోదీ ఫైర్

- ఉగ్ర సంస్థల పేర్లలోనూ ఇండియా ఉందంటూ తీవ్ర వ్యాఖ్యలు
- పేరు మారినంత మాత్రాన వాటి తీరు మారుతుందా అంటూ ప్రశ్న
- బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడిన మోదీ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రతిపక్ష కూటమి I-N-D-I-A పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పేరు మార్చుకున్నంత మాత్రాన వాటి తీరుమారదని అన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ పేరులోనూ ఇండియా ఉందని ప్రధాని గుర్తుచేశారు. అంతేకాదు, పీఎఫ్ఐ వంటి ఉగ్ర సంస్థల పేరులోనూ 'ఇండియా' ఉందని విమర్శించారు. ఇప్పటి వరకు ఇలాంటి దిశ, దశ లేని ప్రతి పక్షాలను చూడలేదని మండిపడ్డారు. బీజేపీ పార్లమెంటరీ పార్టీ

వివరాలు 2లో..

# రెండు దశాబ్దాల తర్వాత సింగపూర్ లో మహిళకు ఉరిశిక్ష అమలు

- మొదటి పేజి తరువాయి
దోషిగా తేలడంతో 2018లో ఆమెకు ఉరిశిక్ష విధించారు. ఉరిశిక్ష అమలు తేదీలపై ఇప్పటికే వారి కుటుంబాలకు నోటీసులు పంపించారని టీజేసీ పేర్కొంది.

**గత 20 ఏళ్లలో..**

ఈ ఉరిశిక్ష అమలైతే దాదాపు గత 20 ఏళ్లలో సింగపూర్‌లో ఓ మహిళను ఉరితీయడం ఇదే తొలిసారి కానుంది. గతంలో డ్రగ్ ట్రాఫికింగ్ కేసులో దోషిగా తేలిన 36 ఏళ్ల మహిళ యెన్ మే వుయెన్‌కు 2004లో ఉరిశిక్ష అమలు చేశారని టీజేసీ కార్యకర్త కోకిల అన్నామలై తెలిపారు. అయితే ఈ ఇద్దరి ఉరిశిక్ష అమలును నిలిపివేయాలని హక్కుల సంఘాలు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాయి.

**డ్రగ్స్ సరఫరాలో కూడా..**

సింగపూర్‌లో హత్యలు, కిడ్నాప్‌ల వంటి తీవ్రమైన నేరాలకు మరణ శిక్షలు విధిస్తారు. ఇక, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించేందుకు కూడా అత్యంత కఠిన చట్టాలను అమలు చేస్తున్నారు. 500 గ్రాముల కంటే ఎక్కువ గంజాయి, 15 గ్రాముల కంటే ఎక్కువ హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసుల్లో దోషులకు మరణశిక్ష తప్పదు.

**మళ్లీ మొదలెట్టి.**

కరోనా మహమ్మారి నేపథ్యంలో రెండేళ్ల పాటు మరణశిక్షల అమలును నిలిపివేసిన సింగపూర్.. ఈ మధ్య మళ్లీ శిక్షల అమలు చేపట్టింది. అలా ఇప్పటివరకు 13 మందిని ఉరితీసింది. ఆ మధ్య ఇద్దరు భారత సంతతి వ్యక్తులకు కూడా మరణశిక్ష అమలు చేసిన విషయం తెలిసిందే.

## “కేటీఆర్ ఓ మానిప్యులేటర్”

- మొదటి పేజి తరువాయి
డ్రామారావు మరో డ్రామా” అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాగా, టీఎస్ ఐపాస్ కింద ప్రభుత్వం చెబుతున్న లెక్కలు అన్ని తప్పుడు లెక్కలు అని ఫోరం ఫర్ గడ్ గవర్నెన్ కార్యదర్శి ఎం. పద్మనాభరెడ్డి ఆరోపించారు. ఈ ఏడాది జనవరిలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. టీఎస్ –ఐపాస్ కింద రాష్ట్రంలోకి రూ.3.3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 22.5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని ప్రకటించారు. కానీ తాము ఆర్టీఐ ద్వారా పరిశ్రమల శాఖ ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం రూ.2.67 లక్షల కోట్లు పెట్టుబడులు రావచ్చని, 17.82 లక్షల మందికి ఉద్యోగులు లభించే అవకాశం ఉందని వెల్లడించినట్లు పద్మనాభరెడ్డి అన్నారు.

## వనమా వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే పదవిపై అనర్హత వేటు..

- మొదటి పేజి తరువాయి
ఎన్నికల అఫిడవిట్ లో వనమా తప్పుడు వివరాలను ఇచ్చారంటూ 2018లో హైకోర్టును జలగం వెంకట్రావు ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై సుదీర్ఘంగా విచారణ జరిపిన హైకోర్టు వనమా ఎన్నిక చెల్లదని తీర్పును వెలువరించింది. అంతేకాదు, ఎన్నికల అఫిడవిట్ లో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు రూ. 5 లక్షల జరిమానా విధించింది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున వనమా గెలిచారు. ఆ తర్వాత ఆయన బీఆర్ఎస్ లో చేరారు.

## ప్రశ్నిస్తే కేసీఆర్ సహించరు

- మొదటి పేజి తరువాయి
దిగారని ధ్వజమెత్తారు. వీఆర్వోలను ముంచి.. ఎక్కడెక్కడో వేశారని, పంచాయతీ సెక్రటరీలను బెదిరించి పని చేయించుకుంటున్నారని విమర్శలు చేశారు. ఏపీలో మహిళా సంఘాలకు రూ.10 వేల గౌరవ వేతనం ఇస్తున్నారని, తెలంగాణలో మూడు వేలు మాత్రమే ఇస్తున్నారని ఈటల ఆగ్రహం వ్యక్తంచేశారు.భూగర్భ జలాలు పెరగడానికి కాళేశ్వరం కారణం కాదని, భారీగా పడుతున్న వర్షాల వల్లే భూగర్భ జలాలు పెరుగుతున్నాయన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు పిచ్చి వాళ్ళలా కనిపిస్తున్నట్లున్నారని, ఇది మంచిది కాదని సూచించారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్న కేసీఆర్ నినాదమమైతే బాగుంది కానీ.. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఇప్పటి వరకు పరిహారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క రైతు బంధు ఇచ్చి అన్ని సబ్సిడీలు బంద్ చేసి రైతులను ఆగం చేశారని ఈటల మండిపడ్డారు.

## హైకోర్టులో మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు చుక్కెదురు

**హైదరాబాద్** :తెలంగాణ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు హైకోర్టులో చుక్కెదురయింది. తన ఎన్నిక చెల్లదంటూ దాఖలైన పిటిషన్ ను కొట్టివేయాలంటూ ఆయన చేసిన అభ్యర్థనను హైకోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్ లో తప్పుడు పత్రాలను సమర్పించారంటూ శ్రీనివాస్ గౌడ్ కు వ్యతిరేకంగా మహబూబ్ నగర్ కు చెందిన రాఘవేంద్రరాజు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను కొట్టివేయాలంటూ హైకోర్టును శ్రీనివాస్ గౌడ్ ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు శ్రీనివాస్ గౌడ్ పిటిషన్ ను కొట్టివేసింది. రాఘవేంద్రరావు పిటిషన్ ను మాత్రం స్వీకరించింది.

### డోర్నకల్ మండల ప్రజలకు పోలీస్ విజ్ఞప్తి

## వర్షాల నేపథ్యంలో ప్రజలకు అప్రమత్తత అవసరం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు డోర్నకల్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్స్పెక్టర్ బంధం ఉపేంద్రరావు సూచించారు. వాగులు వంకలు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయి కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటల వద్దకు పిల్లలు,యువత ఎవరూ చెరువుల చేపల వేటకు వెళ్ళొద్దు అని అన్నారు.ఆయా గ్రామాల సర్పంచులు చెరువుల వద్ద మరియు వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెల్ఫీ మోజులో పడి ప్రాణాలు కోల్పోవద్దు అని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం కు డయల్100 సమాచారం ఇవ్వాలని కోరారు.వర్షాల దృష్ట కరెంటు స్తంభాల దగ్గర కు ఎవరు వెళ్లకూడదని అన్నారు. రోడ్ల పైన ఎలాంటి చెట్లు పడిన పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని సూచించారు.

## ఓటమి భయంతో ఝాన్సీ రెడ్డి గారి పై తప్పుడు ప్రకటనలు

**చెవిటి సధాకర్ మండల పార్టీ అధ్యక్షులు**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిగారు సామాజిక సేవ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు అనగా వారి సొంత గ్రామంలో పాఠశాల భవనాలు నిరుపేదలకు సంబంధించిన డబల్ బెడ్ రూమ్ లకు ఇళ్ల స్థలాలు ఇతర పక్క మండలాల్లో కూడా పాఠశాల భవనాలు ఏర్పాటు చేసి స్థానిక మండలమైన తొర్రూర్ మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీల నిరుపేదలకు సంబంధించిన వైద్యం పట్ల ఇబ్బందులను గమనించి తొర్రూరు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పడటం జరిగింది మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం కొరకు పాలకుర్తి ప్రాంత ప్రజల బాగోగుల కొరకు రాజకీయ రంగ ప్రవేశం అవసరమని కాంగ్రెస్ పార్టీలో చేరి పాలకుర్తి నియోజకవర్గం నుండి పోటీలో ఉన్న సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం మంత్రి దయాకర్ రావు గారు గతంలో వారు చేసిన అభివృద్ధి పనుల గురించి తెలుసుకొని చాలా అభివృద్ధికి తోడ్పడినారు అని వారే కొని ఆడినారు వారు చేసిన కోట్ల రూపాయల అభివృద్ధి పనుల దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి చేస్తారని ఓటమి భయంతో స్థానికేతరునైన నేను స్థానికురాలైన ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు పోటీ చేస్తారని భయంతో టూరిస్టు అని వారు మాట్లాడడం ఖండిస్తూ మా నాయకురాలు ఝాన్సీ రెడ్డి గారు మొన్న ఒక మీడియాలో అమెరికా రాకపోకల గురించి వివరణ ఇవ్వడం జరిగింది మా నాయకురాలకు హైదరాబాదులో ఇల్లు ఉన్నది త్వరలో పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో కూడా ఇల్లు నిర్మాణం చేస్తున్నామని తెలుపుతూ మా నాయకురాలు అమెరికాకు వెళ్లిన పిల్లల చూసి రావటమే తప్ప వారి రాజకీయ రంగ ప్రవేశం కొరకు ఎవరి సహకారాలు ఇతరులు లాగా వెళ్లవలసిన అవసరం లేదు తెలిపినారు ఇలాంటి తప్పుడు ప్రకటనలు తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి సధాకర్ ఖండిస్తూ ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ బీసీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ కౌన్సిలర్ భూసాని రాము తూనం శ్రావణ్ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ బిక్షం గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులుబచ్చులి లక్ష్మణ్ యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తండా రవిబలగాని శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ వార్ రూమ్ కసరత్తు... అర్వింద్, రఘునందనరావుకు కీలక బాధ్యతలు!

వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఆహ్వానించాలని నిర్ణయించారు. డాక్టర్లు, టీచర్లు, లాయర్లు, వ్యాపారులతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఆహ్వానించనున్నారు. అమిత్ షా పర్యటనను విజయవంతం చేయాలని కిషన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర కార్యాలయం వార్ రూమ్ కసరత్తులో పలువురికి బాధ్యతలు అప్పగించినట్లుగా తెలుస్తోంది. దీనికి సంబంధించి రేపు అధికారికంగా ప్రకటన వెలువడవచ్చునని తెలుస్తోంది. వార్ రూమ్ ఇంఛార్జ్‌గా సయ్యద్ జాఫర్ ఇస్లాంను, స్ట్రాటెజీ టీమ్ ఇంఛార్జ్‌గా శ్వేతశాలినిని నియమించారని తెలుస్తోంది. అలాగే, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన రావుకు సోషల్ మీడియా బాధ్యతలు అప్పగించారని తెలుస్తోంది. ఇంద్రసేనరెడ్డి, చింతల రామచంద్రారెడ్డిలకు కో–ఆర్డినేషన్ కమిటీ బాధ్యతలు అప్పగించారని తెలుస్తోంది.

## విద్యా రంగ సమస్యలు పరిష్కారించాలి





**మన ఊరు మన బడి పథకం కాంట్రాక్టర్ల పాలు అయింది**

**మొదటి విడతలో పనులు ఇప్పటివరకు పూర్తి కాలేదు**

**పూర్తి అయిన పనులు కూడా నాసిరకంగా చేసి చేతులు దులుపుకున్నారు**

**ఎస్ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు మధు**

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్,ఎఫ్,ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ చెపట్టిన జీపు జాత మంగళవారం నర్సింహులపేట మండలానికి చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దంతాలపల్లి ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పేరుకు పోతున్నా,ఐన ఇక్కడ ఉన్న అధికారుల నిమ్మకునిరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు..అలగే రాష్ట్రంలో దాదాపు 3800 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ ,ఫీజు రీయంబర్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నర్సింహులపేట మండల కేంద్రము ఉండాల్సిన గురుకులంను తక్షణమే మరిపెడ నుండి నర్సింహులపేట తరలించాలని అన్నారు..నర్సింహులపేట మండలంలో ప్రభుత్వ పాఠశాలల సమస్యలు .పెరిగిపోతున్న ఏ మాత్రం పట్టించుకోవడం లేదు అన్నారు . మన ఊరు – మన బడి పథకం కాంట్రాక్టర్ల పాలు ఐంది అన్నారు.మెదటి విడుతలో పనులు ఇప్పటి వరకు పూర్తి కాలేదు,పూర్తి ఐన పనులు కూడా నాసిరకంగా చేసి,చేతులు దులుపు కున్నారు అన్నారు..జిల్లా లో చాలా గురుకులాలు నిర్మించిన,వాటికి సొంత భవనాలు లేవుఅన్నారు.ఖళిగా ఉన్న టీచర్,వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు.. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ,కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.. ఈ యాత్ర ప్రధాన ఉద్దేశం జిల్లా లో విద్యా రంగ సమస్యలు లేకుండా చేయడమే అన్నారు.విద్యార్థులు అందరూ అపూర్వ స్వాగతలు పలికి,మా యాత్రను విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వీరబాబు,సహయ కార్యదర్శి జ్యోతి జిల్లా నాయకులు రజిత అమీర్,జశ్వంత్,అనిల్,అఖిల్,ప్రవీణ్,యాకన్న,మహే–ష్,వినయ్ పాల్గొన్నారు.

## ఎలా కావాలనుకుంటే అలా పిలుచుకోండి మిస్టర్ మోదీ... కానీ మేం ‘ఇండియా’నే

- మొదటి పేజి తరువాయి
నాస్త్రాలు సంధిస్తున్నారు. భారత గడ్డపై పాలన సాగించిన ఈస్ట్ ఇండియా కంపెనీలోనూ ‘ఇండియా’ ఉందని తాజాగా ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో, ప్రధాని మోదీ వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ బదులిచ్చారు. “మిస్టర్ మోదీ... మీకు ఎలా కావాలనుకుంటే అలా పిలుచుకోండి... కానీ మేం ఇండియానే. గాయపడిన మణిపూర్ కోలుకునేందుకు మేం సహాయం చేస్తాం. ప్రతి మహిళ, ప్రతి చిన్నారి కన్నీళ్లను తుడుస్తాం. మణిపూర్ ప్రజల ప్రేమను, ప్రశాంతతను తిరిగి తీసుకువస్తాం. మణిపూర్ లో భారతీయతను పునర్ నిర్మిస్తాం” అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు.

## ‘ఈస్ట్ ఇండియా కంపెనీ’ పేరులోనూ ఇండియా ఉంది..

- మొదటి పేజి తరువాయి
సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.మంగళవారం ఉదయం పార్లమెంటు లైబ్రరీ భవనంలో బీజేపీ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ కు ప్రధాని మోదీ రాగానే పార్టీ నేతలంతా లేచి చప్పట్లతో స్వాగతించారు. అనంతరం మోదీ మాట్లాడుతూ.. విపక్షాల కూటమిపై విమర్శలు గుప్పించారు. పేరు మార్చుకుని ఇండియా అని పెట్టుకున్నంత మాత్రానా వాటి తీరు మారుతుందని అనుకోలేమని చెప్పారు. గతంలో ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్ వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉందని మోదీ గుర్తుచేశారు. కాగా.. ఈ సమావేశంలో మణిపూర్ హింస నేపథ్యంలో విపక్షాల ఆందోళన, పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ జరిగినట్లు బీజేపీ నేతలు వెల్లడించారు.

## మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు సింగపూర్ నుంచి కుట్రలు చేస్తున్నారు

తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు సింగపూర్ లో కుట్రలు జరుగుతున్నాయని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అన్నారు. కొంతమంది సింగపూర్ లో ఉన్నారని... వారు అక్కడ ఏం చేస్తున్నారో తనకు తెలుసని చెప్పారు. వారు ఏం చేస్తున్నారనేది సన్నిహితుల ద్వారా తెలిసిందని అన్నారు. బెంగళూరులో ఏం చేసినా తమకు క్షణాల్లోనే తెలిసిపోతుందని... అందుకే విదేశాల్లో కూర్చొని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. వైద్య పరీక్షల కోసం మాజీ ముఖ్యమంత్రి, జేడీఎస్ నేత కుమారస్వామి సింగపూర్ కు వెళ్లారు. ఈ నేపథ్యంలోనే డీకే ఈ వ్యాఖ్యలు చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తాము భయపడమని అన్నారు.

## విదేశాంగ మంత్రిని తొలగించిన చైనా..!

- మొదటి పేజి తరువాయి
విదేశాంగ మంత్రి కనిపించకుండా పోవడం సాధారణ విషయం కాదు. చైనా కావాలనే సీక్రెట్‌గా ఆయనను దాచి ఉంచిందా అన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే అతన్ని చైనా.. పదవి నుంచి తొలగించిందని తాజాగా గ్లోబల్ టైమ్స్ నివేదించింది. గ్యాంగ్ స్థానంలో కొత్త చైనా విదేశాంగ మంత్రి త్వరలో నియామకం అవుతారని వెల్లడించింది. క్విన్ గాంగ్ చివరిసారి ఆయన జూన్ 25న కనిపించారు. అప్పటి నుంచి మళ్లీ జాడ లేదు. ఏషియన్ సమ్మిట్ హెడ్‌గా ముందుగా క్విన్‌ని నియమించినా ఆ తరవాత తొలగించారు. “అనారోగ్యం వల్లే ఆయన తప్పుకున్నారు” అని చైనా ప్రభుత్వం ప్రచారం చేసినా అది నమ్మశక్యంగా అనిపించడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే కొందరు యురోపియన్ యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరగాల్సి ఉన్నా...వాటినీ కారణం లేకుండానే పోస్ట్‌పోన్ చేసింది చైనా.చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఫిలిప్పైన్స్ మాజీ అధ్యక్షుడితో సమావేశమైనప్పటి నుంచి క్విన్ గాంగ్ మిస్ అయ్యారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటి వరకూ ప్రభుత్వం దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. పైగా..చైనా సోషల్ మీడియాలోనూ ఈ విషయంపై చర్చించతుండా సెన్సార్ చేసింది ప్రభుత్వం. అక్కడ “%ష్ట్రవతీవ అం ూఱఅ +ుఅస్త్ర%” అని సోషల్ మీడియాలో సెర్చ్ చేస్తే... సింపుల్‌గా %చీశీ =వంబశ్రీం% అని చూపిస్తోంది. అంటే ఎంత సీక్రెసీ మెయింటేన్ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక మరో పక్క క్విన్ గాంగ్ కనిపించకుండా పోవడానికి ఓ జర్నలిస్ట్‌తో ఉన్న ఎఫైరే కారణమన్న వాదన కూడా వినిపిస్తోంది. సాధారణంగా...చైనాలోని కమ్యూనిస్ట్ పార్టీ ఏ లీడర్ అయినా వివాహేతర సంబంధం పెట్టుకుంటే అసలు సహించదు. వెంటనే ఆ పదవి నుంచి తప్పించేస్తుంది. నిషేధం విధిస్తుంది. క్విన్ గాంగ్ కూడా ఇలాంటి ఎక్స్‌ట్రా మారిటల్ ఎఫైర్ పెట్టుకోవడం వల్లే ప్రభుత్వం దూరం పెట్టిందని తెలుస్తోంది. దీనిపై చైనా విదేశాంగ ప్రతినిధులను మీడియా ప్రశ్నించినా..”మాకు ఎలాంటి సమాచారం లేదు” అని సమాధానం చెప్పకుండా దాట వేస్తున్నారు. ఇక చైనా పౌరులు కూడా ఆయన కనిపించకుండా పోవడానికి రకరకాల కారణాలు చెబుతున్నారు. మరో ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే... అక్కడి మీడియాలో ఇప్పటి వరకూ ఆన్‌లైన్‌లో పబ్లిష్ అయిన ఆర్టికల్స్ లో %ూఱఅ +ుఅస్త్ర% అనే పేరు ఎక్కడ ఉన్నా వాటిని ప్రభుత్వం తొలగించేసింది. అంటే.. పబ్లిక్‌గా ఎవరూ ఆయన గురించి మాట్లాడకూడదని చైనా డైరెక్ట్‌గానే హెచ్చరిస్తోందన్నమాట.

## కేజ్రీవాల్ ప్రభుత్వానికి షాక్.. ఆర్డినెన్స్ స్థానంలో బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

- మొదటి పేజి తరువాయి
కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపినట్లుగా వార్తలు వచ్చాయి. త్వరలో ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టనున్నారు. ఢిల్లీలో పరిపాలన సేవలపై నియంత్రణను ఢిల్లీ ప్రభుత్వం నుండి కేంద్రం తీసుకుంటోంది. అక్కడి గ్రూప్ ఏ అధికారుల బదలీలు, నియామకాలు, క్రమశిక్షణ చర్యలకు గాను కేంద్రం మే నెలలో ఆర్డినెన్స్ తీసుకురాగా, కేజ్రీవాల్ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. కోర్టులో ఆమ్ ఆద్మీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. కోర్టు తీర్పును అమలు చేయాలని కేజ్రీవాల్, ఆయన పార్టీ డిమాండ్ చేస్తోంది. మరోవైపు ఆర్డినెన్స్ తీసుకు వచ్చిన కేంద్రం ఇప్పుడు దాని స్థానంలో బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టనుంది. దీనిని సభలో అడ్డుకోవడానికి సహకరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ విపక్షాలను కోరుతోంది.

## విద్యాసంస్థలకు రెండు రోజులు సెలవులు

హైదరాబాద్ :రాష్ట్రంలో ఎడతె రిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరోసారి ప్రభుత్వం విద్యాసం స్థలకు సెలవులు ప్రకటించింది. బుధ, గురువారాల్లో విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించిన సీఎం కేసీఆర్.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆదేశించారు. గతవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాపాతం నమోదవుతున్నది. గత గురువారం నుంచి శనివారం వరకు సెలవులు ఇచ్చిన విషయం తెలిసిందే. వర్షాలు తగ్గడంతో సోమవారం నుంచి పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. మళ్లీ వర్షాలు జోరందుకున్నాయి. రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని నిర్ణయించింది.

# ప్రజా సేవలో నిజమైన “అమ్మా”జీ..!








**శుభ తెలంగాణ :** విపత్తును చూసి భయపడడం కంటే ఆ విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొనడం ముఖ్యం అంటారు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ( మాల) కార్పొరేషన్ ఛైర్ పర్సన్ పెదపాటి అమ్మాజీ. నిజమే అందుకు తగ్గట్టుగా ఆమె తన జీవితాన్ని ధైర్యంగా మలుచుకున్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో బడుగు, బలహీనవర్గాల కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. ప్రజా జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ అందరికీ తాను ఉన్నానంటూ భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు.

**కోవిడ్ కే సవాళ్లు విరిసిన సేవ**

.మాయదారి మహమ్మారి కరోనా కష్టకాలంలో..తన జీవితాన్నే ఫణంగా పెట్టి పెదపాటి అమ్మాజీ సాయమందించారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఏమాత్రం వెనకంజ వేయకుండా పనిచేసుకుపోయారు. చాలా రాష్ట్రాల్లో సాధారణంగా ఆ స్థాయిలో ఉన్నవారు కోవిడ్ ప్రారంభంలో ఉత్సాహంగా పనిచేసినా, తరువాత చేతులెత్తేశారు.

దేశవ్యాప్తంగా అందరూ ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్న ఆ సమయంలో అమ్మాజీ మాత్రం అందుకు భిన్నంగా ప్రజా సేవలో మునిగిపోయారు. నెలల తరబడి ఆమె కృషి కొనసాగింది. నిత్యావసరాలకే అల్లాడిన సమయంలో జాగ్రత్తలు తీసుకుంటూనే సాయమందించారు.

**వరద గోదారికి ఎదురొడ్డి సేవలు**

వరుస వరదలతో అల్లాడే గోదావరి జిల్లాల్లో అమ్మాజీ అందించిన సేవలకు వెల కట్టలేం. బాధితులు ఆకలి బాధలను చూసి తట్టుకోలేక..తన సొంత ఖర్చులతో వారికి నిత్యావసర సరుకులు, తగిన ఆర్థిక సాయం అందించారు. తనకెందుకులే అని నాలుగ్గోడల మధ్య కూర్చోలేక..కుల మతాలకతీతంగా వరద బాధితులకు సాయం అందించారు.

**సవాళ్లకే సవాళ్లు విసిరే వీరనారి**

ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఏమాత్రం వెనకంజ వేయకుండా పనిచేసుకుపోతారు అమ్మాజీ. నిత్యం ప్రజలతో మమేకమవుతూ వారిలో ఒకరిగా కలసిపోవటం ఆమె నైజం. సందర్భం ఏదైనా ఎంతో నిబద్ధతతో తన సేవల్ని కొనసాగించారు. కార్పొరేషన్ ఛైర్ పర్సన్ అయినా ఆమె ప్రజల్లో కలగలిసి పోతారు. కుల, మత వర్గాలకు అతీతంగా సేవలో ముందుంటారు. తన దగ్గరకు వచ్చే బడుగు, బలహీనవర్గాలకు అండగా ఉంటారు. ఎవరికీ లేదనకుండా సాయమందిస్తారు.

**అమ్మాజీ అంటే వైఎస్ జగన్ కు ప్రత్యేక అభిమానం**

అమ్మాజీ అంటే వైఎస్ జగన్ కు ప్రత్యేక అభిమానం..పది మందిలో ఎక్కడా ఉన్నా చిక్కటి చిరునవ్వుతో అమ్మాజీని పలకరించడం..అంత బిజీగా ఉన్న మంచీ చెడుల్ని కనుక్కోవడం..అమ్మాజీ అంటే ఎంత అభిమానమో తెలియజేస్తుంది. అమ్మాజీ కూడా వైసీపీ ఆవిర్భావం నుంచే అధినేత అడుగు జాడల్లో నడవడం ఆమెకు ప్రత్యేకతను తెచ్చిపెట్టింది.

ఉమ్మడి గోదావరి జిల్లా రాజకీయాల్లో పెదపాటి అమ్మాజీ కి ప్రత్యేకస్థానం ఉంది. ప్రజల గుండెల్లో అంతే ప్రత్యేకఅభిమానం ఉంది.

కుటుంబాలను నడిపే విధానం, ప్రజలతో మమేకమయ్యే వైనం ... అన్నీ అభ్యుదయ పద్ధతులే! ఎప్పుడూ ప్రజాపక్షంగా నడవటమే అమ్మాజీ జీవన విధానం. వైఎస్ ప్రభుత్వానికి ఆమె పనితీరు మరింత వన్నె తెస్తోంది.











# పెదరావిగూడెం ఎమ్ పి యు పి ఎస్ లో కాంప్లెక్స్ సమావేశం



**కుక్కునూరు జులై 26 శుభ తెలంగాణ :**మంగళవారం జరిగిన కాంప్లెక్స్ సమావేశం ఎమ్ పి యు పి ఎస్ రావిగూడెం నందు నిర్వహించడం జరిగింది . ఈ సమావేశం నందు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలోని ప్రైమరీ టీచర్స్ 50% మరియు కాంప్లెక్స్ చైర్మన్ హాజరైనారు.
ముందుగా ఉదయం తొమ్మిది గంటలకు ప్రార్ధనతో సమావేశాన్ని ప్రారంభించి షెడ్యూల్ ప్రకారం యోగ చేయడం జరిగింది.
అనంతరం కాంప్లెక్స్ చైర్మన్అక్కమ్మ సమావేశాన్ని ఉద్దేశించి 2023 -2024 అకడమిక్ సవత్సరానికి స్వాగతం చెప్తూ ఆన్లైన్ క్లాస్ లో కాంప్లెక్స్ నిర్వహణ గురించి మన బోధనా అభ్యాసన ప్రక్రియ మెరుగు పరుచుకోవాలి అని తెలియజేశారు.
కాంప్లెక్స్ సెక్రటరీ రఘు కుమార్ మాట్లాడుతూ పాఠశాల వారిగా ప్రగతి నివేదికలు అభ్యసనాభివృద్ధి కృత్యాలపై కార్యక్రమాలు చేయించడం జరిగింది.
తదుపరి కార్యక్రమంలో ఎస్ సి ఈ ఆర్ టి వారి యూట్యూబ్ లో ఆన్లైన్ క్లాసులు సమావేశం లో వీక్షించడం జరిగింది.
అలాగే మండల విద్యాశాఖ అధికారి గిరి భగవాన్ ఆన్లైన్ క్లాస్ ట్రైనింగ్ సమావేశాన్ని సందర్శించి హాజరైన టీచర్స్ కి డిజిటల్ టెక్నాలజీ ని పిల్లల భవిష్యత్తుకు ముడుపడి ఉన్నాయని డిజిటల్ వాతావరణాన్ని పిల్లలకి ఉపయోగకరంగా చూడాలని అపుడపుడు అంగన్వాడిలను సందర్శించాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్మండల విద్యాశాఖ అధికారి గిరి భగవాన్, చైర్మన్ అక్కమ్మ సెక్రటరీ రఘు, సర్వయ్య, మల్లేష్,శ్యామ్ ప్రసాద్ కాంప్లెక్స్ టీచర్స్ పాల్గొన్నారు.

# అన్నగా. అండగా ఉంటా. నా గుర్ల



**శుభ తెలంగాణ :**గీసుకొండ మండలం విశ్వనాధపురం గ్రామానికి చెందిన ఉద్యమకారుడు బరుపాటి రాజు కుమారుడు అకాల మరణం చెందగా వారి నివాసానికి మంగళవారం వెళ్లి వారి కుటుంబాన్ని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నా గుర్ల వెంకటేశ్వర్లు. పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నా గుర్ల మాట్లాడుతూ బాధ పడవద్దు అని. అండగా. మేముంటామని కార్యకర్తలను ఉద్యమకారులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు

# పాము కాటుకు గురై మృతి చెందిన కల్తి భరత్ కుటుంబాన్ని పరామర్శించిన

- ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్



**టేకులపల్లి జూలై 25 శుభ తెలంగాణ :**తడికలపూడి గ్రామ పంచాయతీకి చెందిన ఆశా కార్యకర్త మీనా కుమారి కుమారుడు అయినా కల్తీ భరత్ 10వ తరగతి చదువుతున్నాడు, పాము కాటు గురై మృతి చెందిన ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియహరిసింగ్ నాయక్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి నిరుపేద కుటుంబం అయినా వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు ఇచ్చి, ఒక డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వ అధికారుల తో ఫోన్ లో మాట్లాడి, ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం ను అందజేసే విదంగా కృషి చేస్తాను అని హామీ ఇచ్చిన హరిప్రియహరిసింగ్ నాయక్ వారి కుటుంబ సభ్యులు జీవితాంతం రుణపడి ఉంటాము అమ్మా అనీ చెప్పారు
ఈ యొక్క కార్యక్రమానికి పార్టీ జిల్లా నాయకులు రామా నాయక్, మండల అధికార ప్రతినిధి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ కిషన్ నాయక్ స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,దాదు,రమేష్, శ్రీను, నాగులు,అంజి, రామచంద్రు, తదితరులు పాల్గొనడం జరిగింది

# కురుస్తున్న భారీ వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



**డోర్నకల్ జులై 25 శుభ తెలంగాణ :** నియోజవర్గంలోని మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కురివి మండలం బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాము నాయక్ అన్నారు ఏరువాక వాగు మున్నేరు ఆకేరు ఉదృతగా ప్రవహిస్తున్న నేపథ్యంలో చెరువులు కుంటలు వాగులు ఆ ప్రాంత పరిసర ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**ఎల్బీనగర్, జులై 2 శుభ తెలంగాణ :** మణిపూర్లో హింసకు పాల్పడిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని, హింసను అదుపు చేయలేని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాజీనామా చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,ముత్యాల యాదిరెడ్డి డిమాండ్ చేశారు. హయత్ నగర్ బస్ డిపో చౌరస్తాలో మంగళవారం సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, హయత్ నగర్ మండల కార్యదర్శి కామెడీ శేఖర్ రెడ్డి పార్టీ శ్రేణులతో హెచ్డిఎఫ్సి బ్యాంకు నుండి ఆర్టీసీ కాలనీ మీదుగా బస్ డిపో వరకు నిరసన ర్యాలీ తీసిన చాడ వెంకట్ రెడ్డి కేంద్రంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో అర్ధరాత్రి ఒంటరిగా మహిళలు సురక్షితంగా ఇంటికి చేరినప్పుడే ఈ దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని అన్నారు. ఈ దేశంలో మహిళలకు యువతుల బాలికలకు ముసలి వాళ్ళను కూడా వదలకుండా అత్యాచార అత్యలు జరుగుతున్న ఈ కేంద్ర ప్రభుత్వం స్వార్ధం చూడడం సుందరమైన ప్రదేశము, సుగంధ ద్రవ్యాలకు నిలయమైనా రాష్ట్రం నాగజాతి, సుఖి రాష్ట్రంలో మూడు నెలల క్రితం జరిగిన అమానుష ఘటన ఇంటర్నెట్ లేకపోవడంతో జులై 19న సోషల్ మీడియాలో 30 సెకండ్ల వీడియో రావడంతో యావత్తు భారత వాణి సిగ్గుతో దిగ్భ్రాంతికి గురై అగ్రహావేశాలతో కొవ్వుతున్న భారత వాన్ని ఇద్దరు మహిళలను వివస్త్రంచేసి బట్టలు లేకుండా అల్లరి మొక్కలు చాదస్తవాదులు ఊరేగిస్తుండగా వారి కుటుంబ సభ్యులు అడ్డు రాగా వారిని చంపి ఊరేగింపు చేసి సామూహిక అత్యాచారం హత్య చేయడం హేమమైన చర్య, అటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం హేమమైన చర్య అని అన్నారు. వారిపై ఎలాంటి చర్యలు తీసుకొని ఎడల భవిష్యత్తులో మెలిటన్టు పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్దతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరి సింగ్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి డి. వేణుగోపాల్ హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శి ఆర్. సక్రు నాయక్, మహిళా సమైక్య నాయకులు నవనిత, అరుణ, సరిత, సుభద్ర, నాయకులు ప్రసాద్, వేషాల నరసింహ, కేతరాజు నరసింహ, సుజాత, అరుణ, దేవమ్మ, కృష్ణ, నాగేష్, పార్టీ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా శాఖ ఆటల పోటీలు....



**కాప్రా,జూలై 25,(శుభ తెలంగాణ)**చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా శాఖ అధ్యక్షులు తులసి జనార్దన్ స్వామి ఆధ్వర్యంలో తమ అనుబంధ శాఖల తో కలసి యాప్రాల్, జగద్గిరిగుట్ట, కాప్రా, ఉప్పల్, కూకట్ పల్లి, ఆల్వాల్, మేడ్చల్ ఆధ్వర్యంలో బంధువుల సహకారంతో గాజుల రామారంలో ఆటల పోటీలు క్యారం, చెస్, బాడ్మింటన్, ఖో ఖో, స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్, త్రోబాల్, మ్యూజిషన్ ఇలా అనేకమైన ఇండోర్ మరియు అవుట్ డోర్ ఆటలు డ్యాన్స్ లు పాటలు నిర్వహించడం జరిగినది. ఇది 15 ఆగష్టు వరకు కొనసాగుతూనే ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర సి ఎస్ వి ఎస్ అధ్యక్షులు అశ్వాపురం వేణుమాధవ్ కుటుంబ సమేతంగా వచ్చి ప్రారంభించారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ , రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బిక్కుమల్ల నిర్మల మనోహర్, ఆర్ధిక కార్యదర్శి కృష్ణ స్వామి, సంయుక్త కార్యదర్శి వెంకటయోగి వెంకటేశ్వర్లు , రాంగోపాల్ వెంకటేశ్వర్రావు , విష్ణు ఎనిమిది శాఖల అధ్యక్షులు కార్యదర్శులు, మేడ్చల్ జిల్లా కార్యవర్గం పాల్గొని విజయవంతం చేశారు. చివరగా రామానుజపురం శ్రీనివాస్ వందన సమర్పణతో ముగిసినది.

# నాంపల్లి క్రిమినల్ కోర్టులో సీఎం కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసు విచారణ....



**నాంపల్లి, జులై 25,(శుభ తెలంగాణ)**నాంపల్లి క్రిమినల్ కోర్టులో సీఎం కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసు విచారణ.వివరాల్లోకి వెళితే సీఎం కెసిఆర్ ను సామాజికమాధ్యమంలో నరేష్ అనే వ్యక్తి దూషించడంతో తెలంగాణ విద్యార్థి విభాగం అధ్యక్షుడు,రాష్ట్ర టూరిజం డెవల్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ గతంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో నరేష్ అనే వ్యక్తిని గుర్తించి అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు పోలీసులు.మంగళవారం నాంపల్లి కోర్టు లో కేసు విచారణ నిమిత్త హాజరై పలు సాక్షాలను కోర్టు వారికి అందించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్.అనంతరం ఈ కేసు వచ్చే నెల వాయిదా వేసిన న్యాయమూర్తి.గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో బీఆర్ఎస్ లీగల్ విభాగ న్యాయవాది జక్కుల లక్ష్మణ్ ఉన్నారు.

# ఉదృతంగా ప్రవహిస్తున్న ఏరువాక వాగును పరిశీలించిన మంత్రి సత్యవతి రాథోడ్

## పరివాహక ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి.



**డోర్నకల్ జులై 25, శుభ తెలంగాణ :** భారీ వర్షాలతో పొంగు పొర్లుతున్న వాగులపై ఎప్పటికప్పుడు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సమీక్ష చేస్తున్న రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి వర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ మరిపెడ మండలం ఏరువాక వాగు వరద ఉదృతిని పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని వాగులు పూర్తి స్థాయిలో పొంగుతుండడంతో దాని పరివాహక ప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రత్యేకంగా వాగులపై రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి వెళ్లొద్దని మంత్రి సత్యవతి రాథోడ్ విజ్ఞప్తి చేశారు. మంత్రితో పాటు బీఆర్ ఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, మరియు బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ శ్రీరామ్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**శుభ తెలంగాణ :**గ్రామ రెవెన్యూ సహాయకులు (వి.ఆర్.ఏ)లకు తెలంగాణ ప్రభుత్వం పే స్కేల్ అమలు చేయడంతో నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోనీ తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం విఆర్ఏలు సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సీఎం కెసిఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు , ప్రశాంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల పరిధిలోని వీఆర్ఏలు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



**డోర్నకల్ జులై 25 శుభ తెలంగాణ :** డోర్నకల్ నియోజవర్గంలోని మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డోర్నకల్ మండలం బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నంద నాయక్ అన్నారు ఏరువాక వాగు మున్నేరు ఆకేరు ఉదృతగా ప్రవహిస్తున్న నేపథ్యంలో చెరువులు కుంటలు వాగులు ఆ ప్రాంత పరిసర ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**శుభ తెలంగాణ :**గీసుకొండ మండల పరిధిలో ని. ధర్మారం గ్రామంలో ఉన్న వ్యవసాయ క్షేత్రాలను మంగళవారం కేంద్రీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ బి. దిలీప్ కుమార్. డాక్టర్ వీరన్న. మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్. సందర్శించినారు. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రతి. మిరప. మొక్కజొన్న. కంది. పంటలలో తీసుకోవలసిన చర్యల గురించి రైతులకు తెలియజేశారు

# అల్ప పీడన ప్రభావం వలన ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు

పాక్షికంగా కూలిన పాత భవనాలు ఇండ్లు
పొంగి పొర్లుతున్న చెరువు మత్తడి





**శుభ తెలంగాణ :**రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మండలంలోని చెరువులు వాగులు వంకలు వరద నీటితో ప్రవహించాయి,పలుచోట్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ క్రమంలోనే భారీ వర్షాల కారణంగా పెద్దవంగర మండలంలో మరియు జయరాం తండాలో పాత ఇండ్లు కూలిపోయాయి.రెవిన్యూ అధికారులు సందర్శించి పరిశీలనచ్చేసి దర్యాప్తు చేసుకొని ప్రజలు వర్షాలు పడుతున్న సమయంలో పాత ఇండ్లు గోడల మధ్య ఉండకూడదని అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తగిన జాగ్రత్తలు సూచించారు.

# నాణ్యతలేని సిసి రోడ్లతో ప్రజాధనం వృధా

- కాంట్రాక్టర్ గంగి రెడ్డి భాస్కర్ రెడ్డి అధికారులతో కుమ్మక్కైనట్లు ఆరోపణ
- నాణ్యత లేని సిసి రోడ్లతో కాలని వాసుల ఇక్కట్లు కొత్త రోడ్డు వేయాలని డిమాండ్
- స్పందించకపోతే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్న కాలనీవాసులు

**ఇబ్రహింపట్నం,జూలై25 శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామం భూదాన్ నగర్ కాలనీలో వేసిన సిసి రోడ్లు రెండు, మూడు నెలలకే నాణ్యత లేక వర్షానికి కొట్టుకుపోవడం జరిగింది. దీంతో గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి కాలనీ వాసులకు ఎవరి ఇంటి ముందు వారే సిమెంట్ చేసుకోవాలని ఇంటికి ఒక సిమెంట్ బ్యాగు ఇచ్చారని ఎవరి ఇంటి ముందు వారు సిమెంట్ చేసుకున్నామని, అయినా నాణ్యత లేకపోవడం వల్ల రోడ్డు మొత్తం బీటలతో కంకర తేలుతుందని ఈ రోడ్డు దేనికి పనికిరాదని కొత్త రోడ్డు వేయాలని లేదంటే ఊరుకునేది లేదని కాలనీ వాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోదాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ ఒకే కుటుంబంలో ఉండి గ్రామానికి చెందిన ఎలాంటి పనులైనా సొంత కాంట్రాక్ట్ తీసుకొని , ఏఈ ఇంద్రసేనారెడ్డితో, సంబంధిత అధికారులతో కుమ్మక్కైరా అని ఆరోపించారు. నాణ్యతలేని పనులు చేస్తూ నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు. మూడు నెలల క్రితం ఎన్.ఆర్.జి.సి 43 లక్షల రూపాయల నిధులతో స్థానిక ఎంపీపీ కృపేష్ చేతుల మీదుగా ప్రారంభించిన ఈ సిసి రోడ్ల నిర్మాణం అప్పుడు నాణ్యత లేకుండా వేస్తున్నారని ప్రజలు ప్రశ్నించడంతో అలాంటిదేమీ లేదు. పూర్తి నాణ్యమైన రోడ్లు వేస్తామని చెప్పి డస్ట్ ఎక్కువగా వాడి, సిమెంట్ తక్కువగా వాడడం వల్ల ప్రజల సొమ్ము దుర్వినియోగమైందని, అండర్ డ్రైనేజీ నిర్మాణాల్లో కూడా ఎలాంటి నాణ్యత లేకపోవడంతో అస్తవ్యస్తంగా తయారయ్యాయని ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి రోడ్డు వేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సెక్రటరీ రాసూరి శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల శేఖర్, వార్డు మెంబర్ పోరెడ్డి రామకృష్ణారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జిలకపల్లి ప్రభాకర్ రెడ్డి, హనుమాన్ల విష్ణు, ఆర్ కె ప్రవీణ్, మైలారం యాదయ్య, గణేష్, రాచూరి మల్లేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం..



**శుభ తెలంగాణ :**మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో వివరాలు కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పిట్లం మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అంటువ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య లోపం లేకుండా వీధులలో రోడ్ల వెంబడి బ్లీచింగ్ పౌడర్ లైమ్ స్ప్రెడ్ చేయడం మరియు మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఎక్కడ చూసినా పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూడాలని చెత్తాచెదారాన్ని వీధుల్లో పారవేయకుండా చెత్త ట్రాక్టర్లు వేసే విధంగా అవగాహన కల్పించాలని చెత్త ట్రాక్టర్ ను వీధుల్లో ఇంటింటికి తిప్పుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేస్తూ డంపింగ్ యార్డ్ లో వేయాలని సూచించారు మరియు నర్సరీలో మొక్కలు ఎదిగేవిధంగా చూడాలని మొక్కలు నాటడానికి సిద్ధం చేయాలని రోడ్ల వెంబడి అవసరమైన చోట మొక్కలు నాటాలని మరియు గ్రామంలోని ప్రతి ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయాలని గ్రామ పంచాయతీ పరిధిలో పరిసరాలు పారిశుద్ధ్యం లోపం లేకుండా చూడాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బ్రహ్మం, ఏపీవో శివకుమార్ ,టిఏ హకీమ్, మరియు పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ మాన్ మృతి

**శుభ తెలంగాణ :**టేకులపల్లి మండలం బద్దూ తండా పోస్ట్మాన్ గా విధులు నిర్వహిస్తున్న గోవిందాల రాజేష్ కుమార్ మృతి చెందారు బేతంపూడి గ్రామ పంచాయతీ పరిధిలో తన సొంత గ్రామం పోస్టుమాన్ విధులు నిర్వహిస్తూ కామెర్లు రావడంతో మృతి చెందిన ఘటన రాజేష్ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి

# హరితహారం మొక్కలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన డిపిఓ

**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని పిప్పడపల్లి గ్రామంలో మంగళవారం డిపిఓ ఎల్లయ్య గ్రామంలో పర్యటించి మురికి కాలువలు మరియు పంచాయతీ నర్సరీలో పరిశీలించి హరితహారంలో నాటిన మొక్కలు సరిగ్గా లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తులు నీటి సమస్యల గురించి గానీ, మురికి కాల్వలు పలు సమస్యల గురించి ఎన్నిసార్లు చెప్పిన వినిపించకపోవడంతో, డిపిఓ ఎల్లయ్య అకస్మాత్తుగా తనిఖీ చేశారు, పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్యను సస్పెండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మి అనిల్ కుమార్,ఎంపీ ఓ ప్రభాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్యామ్, ఎంపీటీసీ కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.



# అడ్డగూడూర్ మండల విద్యుత్ ఏఈ గా బాధ్యతలు స్వీకరించిన భూక్యా ఉమా

నియామక పత్రాన్ని అందించిన భువనగిరి డి.ఈ మల్లికార్జున్



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అడ్డగూడూర్ మండలానికి విద్యుత్ ఏ.ఈ గా భూక్యా ఉమా భువనగిరి డివిజన్ ఇంజినీర్ మల్లికార్జున్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించినారు, డి.ఈ నియామక పత్రాన్ని అందించి,శాలువాతో సత్కరించి,స్వీట్ తినిపించి స్వాగతం పలికారు, డి.ఈ,మాట్లాడుతు ప్రభుత్వం కొత్త మండలాకు నూతన విద్యుత్ కార్యాలయలను ఏర్పాటు చేసి ఏ.ఈ పోస్ట్ లు మంజూరు చేశారు, మోత్కూర్ ఉమ్మడి పెద్ద మండలంగా ఉండడం వలన వినియోగదారులకు ఇబ్బందిగా ఉండేది ప్రతి పనికి మోత్కూర్ రావాల్సిన పరిస్థితి ఇప్పుడు ఆలా జరగకుండా అందుబాటులో ఏ.ఈ ఉంటారు, వినయోగదారులకు దూరం తగ్గి పనులు సులభంగా అయితాయి అని అన్నారు.

ఇట్టి కార్యక్రమంలో ఏ.డి.ఈ బాలునాయక్, ఏ.ఈలు హుసేన్, సదయ్య,జెఏఓలు నాగేశ్వర్ రావు, మల్లేశం,ఆత్మకూర్,ఏ.ఈ ప్రభాకర్,సబ్ ఇంజనీర్లు వివేక్,నాగరాజు, వేణు,మోత్కూర్, ఆత్మకూర్ ఫోర్ మెన్లు,లైన్ ఇన్స్పెక్టర్ లు,లైన్మెన్ లు, జెఎల్ఎం లు,ఆర్టిజీన్లు పాల్గొని నూతన ఏ.ఈ కి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇల్లందు, మహబూబాబాద్ ప్రధాన రహదారిపై జిపి కార్మికుల కబడ్డీ కబడ్డీ

- బయ్యారం గ్రామపంచాయతీ కార్మికుల వినూత్న నిరసన
- బయ్యారం మెయిన్ రోడ్డుపై కబడ్డీ ఆట తో నిరసన



**శుభ తెలంగాణ :**గ్రామ పంచాయతీ సిబ్బంది గత 20 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా మొద్దు నిద్రపోతుందని తమ ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో భాగంగా మంగళవారం బయ్యారం మెయిన్ రోడ్డు ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారి పై కబడ్డీ ఆట ఆడి వినూత్న రీతిలో తమ నిరసన తెలియపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పిస్తూ వేతనాలు నెలకు 19,000 వరకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరోనా మహమ్మారి వచ్చినప్పుడు గ్రామంలో ప్రాణాలను పణంగా పెట్టి కూడా స్వచ్ఛత పారిశుద్ధ్య కార్యక్రమం చేయడం జరిగిందని తమ ఆవేదన వెళ్ళబుచ్చారు. ఇకనైనా ప్రభుత్వం కళ్లుదేరిసి తమ న్యాయమైన డిమాండ్లను పరిశీలించి వాటిని తక్షణమే పరిష్కరించాలని బయ్యారం గ్రామపంచాయతీ సిబ్బంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఎస్కే లతీఫ్ స్వామి లింగన్న కనక బోయిన అశోక్ వెంకన్న సైదులు రాంబాబు చంద్రకళ మల్లేశం పొట్టయ్య బాబు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధం - గ్రామపంచాయతీ కార్మికులు




**గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఎందుకు పెంచవు?..... బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్**

**కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలో రాస్తారోకో**

**27న జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం- జేఏసి**

**శుభ తెలంగాణ :** కొమురం భీం జిల్లా// గత 20 రోజుల నుంచి గ్రామపంచాయతీ కార్మికులు తమ హక్కుల సాధన కోసం సమ్మె చేస్తున్నారని, నిన్న జేఏసీ ఆధ్వర్యంలో రెబ్బెన లో రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి భోగే ఉపేందర్, %దీ=ాఖఎ% జిల్లా ఉపాధ్యక్షుడు నాగవేల్లి సుధాకర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వేస్తున్నారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా వేతనం తీసుకునే ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వేతనాలు పెంచినప్పుడు చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచడంలో ప్రభుత్వానికి ఉన్న సమస్య ఏంటి అని వారు ప్రశ్నించారు. ఈ దేశంలోనే అత్యధికంగా వేతనాలు తీసుకునే కెసిఆర్,మంత్రులు ప్రజాప్రతితులు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. కరోనా సమయంలో గ్రామపంచాయతీ కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రెడ్ జోన్ లోకి వెళ్లి ప్రజల ప్రాణాలు కాపాడడంలో అత్యంత కీలక పాత్ర పోషించారని వారు అన్నారు. కరోనా సమయంలో గ్రామపంచాయతీ కార్మికులను దేవుళ్లతో సమానంగా పోల్చిన కేసీఆర్ ఓడ్డు ఎక్కిన తర్వాత గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. కరోనా సమయంలో వివిధ రకాల కార్మికులు ప్రాణాలు సైతం కోల్పోయారని వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడంతో రోడ్డు మీద పడ్డాయని వారి కుటుంబాలను గుర్తించి కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో గ్రామపంచాయతీ కార్మికులు అగ్రభాగాన ఉన్నారని స్వరాష్ట్రంలో పంచాయతీ కార్మికులను పట్టించుకునే నాధుడే లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అలాగే మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పిఆర్సి ప్రకారం కనీస వేతనం 19వేల రూపాయలు చెల్లించాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని డిమాండ్ చేశారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జేఏసీ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమ్మెను నివరించాలని లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ దుర్గం వెంకటేష్, రమేష్, శంకర్, ప్రకాష్, సునిల్, శ్రీనివాస్, ధర్మయ్య, పోచయ్య, మహేందర్, శోభ, లక్ష్మి, రాజేశ్వరితో పాటు తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా కె టి ఆర్ జన్మదిన వేడుకలు




**శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర ఐటీ మునిసిపల్ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు మేడిపల్లి మండల పర్వతపూర్ గ్రామ డబుల్ బెడ్ రూమ్ వాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పర్వతపూర్ డబుల్ బెడ్ రూమ్స్ లో నివసించే మహిళలు పెద్ద ఎత్తున కె టి ఆర్ ఫ్లెక్సీల ముందు కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ సంబరంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తమకు కేటాయించిన 60 గజాల స్థలం లో నిర్మించిన డబుల బెడ్ రూమ్ ఇండ్లు తమకే ఇవ్వాలని గత కొన్ని నెలలు గా అక్కడే ఉంటునము అని వారికి ప్రభుత్వం అండగా ఉండాలి అని కోరారు

# బి.ఎల్.ఓ లకు శిక్షణ



**శుభ తెలంగాణ :**ఎన్నికలకు సంబందించిన పనులు నిర్వహించుటకు గాను బి.ఎల్.ఓ లకు తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో అడ్డగుడూరు ఎంపిడిఓ కార్యాలయంలో నాయబు తహశీల్దారు శ్రీకాంత్ శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు జి.దశరథ నాయాబు తహశీల్దారు సత్యనారాణ, ఏఎస్ఓ శ్రీనివాస్, బి.ఎల్.ఓ లు దాసరి వీరయ్య,మేకల యాదగిరి,బందెల వీరాస్వామి,ఇటికల సుజాత,వరిగడ్డి పూలమ్మ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో హాథిరాం దంపతులు

**టేకులపల్లి జూలై 25 శుభ తెలంగాణ :** హైదబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాయంలో రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర పర్యటక శాఖ మంత్రి ఈశాన్య రాష్ట్రాల ఇంచార్జీ గాంగపురం కిషన్ రెడ్డి కలిసిన గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి హతిరామ్ నాయక్ వారి దృష్టికి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు కాంట్రాక్ట్ ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలు తీసుకెళ్లడం జరిగింది కే జి బి వి ఉపాధ్యాయుల ఏ హెచ్ ఎస్ సి ఆర్ టి ఉపాధ్యాయుల సమస్యలు ఆశవార్కర్ ఆంగన్ వాడి మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్య అన్ని సమస్యలను తెలియజేశారు వారు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు మహిళా నాయకురాలు పార్వతి తదితరులు పాల్గొన్నారు



# ఉచిత డ్రైవింగ్ లైసెన్సు దరఖాస్తుకు విశేష స్పందన



**శుభ తెలంగాణ :**రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తన స్వంత ఖర్చుతో బాల్కొండ నియోజకవర్గంలో 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులకు, వాహన చోదకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పిచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాల్కొండ బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్ అన్నారు.మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 25 నుంచి ఆగస్టు 3 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతోందని తెలిపారు.మొదటి రోజు బాల్కొండ మండలంలోని 10 గ్రామాల నుంచి 331 దరఖాస్తులు వచ్చాయని,తెలిపారు.ఈఅవకాశాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అవకాశం కల్పించినందుకుగాను హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి ప్రశాంత్ రెడ్డికి బాల్కొండ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో బాల్కొండ సోషల్ మీడియా మండల కన్వీనర్ భూసం కిట్టు,గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ యాదవ్, ఎం ఎ జాకీర్, జంగం రాజేష్,మహమ్మద్ ఆరిఫ్,ఆప్కా నాగేంద్రా,షకీబ్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ నుండి ఉచిత బస్ పాసులు పంపిణి

**అందించిన బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి**







**ఇబ్రహీంపట్నం, జూలై 25 శుభ తెలంగాణ** :పేద ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని మరొకసారి పేద విద్యార్థులకు ఉచిత బస్ పాసులు పంచి మరొక పారి మానవత్వాన్ని బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకండి శేఖర్ రెడ్డి చాటుకున్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బి.ఎన్.రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి 124 మంది విధ్యార్థులకు 70మంది వికలాంగులకు ఉచిత బస్ పాసుల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదరికం వలన ఎవరూ కూడా విద్యకు దూరం కావద్దని అన్నారు. విద్యార్థులు దూరం నుండి నందివనపర్తి పాఠశాలకు విద్యార్థులు వస్తున్నారని, వారికీ బస్ పాసులు తీసుకోవడం ఆర్థికంగా ఇబ్బంది అవుతున్నట్లు పాఠశాల నిర్వాహకులు తమ ద్రుష్టికి తీసుకు వచ్చారని, వెంటనే తమ ట్రస్ట్ ద్వారా బస్ పాసులు పంచడానికి ఆర్టీసీ అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేశామన్నారు. అదేవిధంగా ఆర్టీసీ అధికారులను పాఠశాలలను సమయానికి బస్సులు నడపాలని వారికి తెలిపారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విధ్యార్థులు బాగ చదువుకుని ఉద్యోగాలు సంపాదించాలన్నారు. అనంతరం ఇబ్రాహింపట్నం డిఎం అశోక్ రాజు,హైద్రాబాద్ 1 డిపో మేనేజర్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ..పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న బి ఎన్ రెడ్డి ట్రస్టు చైర్మెన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డిని అభినందించారు. విధ్యార్థులకు బస్సుల సమస్యలు ఉంటే గ్రామ బస్ ఆపీసర్ ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమములో వి హెచ్ పి ఏస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్ళ జంగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్,ఆర్టీసి అధికారులు సరస్వతి,వీరన్న,హన్మంత్ రెడ్డి,బాల మల్లేష్,శ్రీరాములు,వై వి రెడ్డి,శ్రీనివాస్ , కారోబార్ నూక మహేందర్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది సుధాకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

- **సిపిఐ పార్టీ డిమాండ్**
- **గుగులోతు రామచందర్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు**

**శుభ తెలంగాణ :** మణిపూర్ ఘటన దోషులను కఠినంగా శిక్షించాలని. మణిపూర్ లో రోజురోజుకు మహిళలపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని. మణిపూర్ లో జరుగుతున్న అల్లర్లు మహిళలపై సమూహిక అత్యాచారాలు హత్యలు నగ్న ప్రదర్శనలు వందలాదిమంది పౌరుల హత్యలు గృహ దహనాలు తదితర హింసాత్మక సంఘటనలకు మణిపూర్ ముఖ్యమంత్రి ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వాలే బాధ్యత వహించాలని . గత కొంతకాలంగా గిరిజనులైన కొండ ప్రాంతంలో నివసించే ఆదివాసులను ఆ ప్రాంతాల నుంచి వెళ్ళగొట్టి అక్కడి సంపదను మొత్తం బడా పెట్టుబడిదారులకు ఆదాని. అంబానీలకు అప్పజెప్పాలని కుట్ర ఇందులో దాగి ఉందని సిపిఐ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు

# వరద బాధితులను ఆదుకున్న మండల వై సి పి నాయకులు

**కుక్కునూరు జులై 25 శుభ తెలంగాణ :**గోమ్ముగూడెం వరద భాదితులకు వైసీపీ మండల పార్టీ ఆధ్వర్యంలో 250 కుటుంబాలకు కూరగాయలు పాల ప్యాకెట్స్ పంపిణి కార్యక్రమము నిర్వహించటం జరిగింది.. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కుచర్లపాటి నర్సింహారాజు మాట్లాడుతూ కుక్కునూరు మండల పరిధిలోని రాయి కుంట ఆర్%ఁ%అర్ పునరావాస కాలనీలో వుంటున్న గొమ్ముగూడెం గ్రామ ప్రజలకు 250 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పాల ప్యాకేట్స్ అందచేసాము అని అన్నారు.. .

వరద బాధితుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని వారి సంక్షేమం కోసం తాము అన్ని విధాలుగ అండగా వుంటాము అని అన్నారు..

నిర్వసిత కాలనీలో వుంటున్న ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే వుద్దేశంతో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నాం అని వాటర్ ట్యాంకర్స్ తో నీళ్ళు అందిస్తున్నాం అని కాలనిలలో రెండు బోర్లు ఏర్పాటు చేసాము అని అన్నారు.. ప్రతిపక్ష పార్టీలు వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాయని అటువంటి బూటకపు మాటలు నమ్మొద్దు అని ఇలాంటి తప్పుడు కథనాలను సహించేది లేదని హెచ్చరించారు.

వరదల వల్ల నష్టపోయిన వారిని ప్రభుత్వం చురుగ్గా ఆదుకుంటుందని తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై ప్రజలు తిరగపడలి అని నిర్వసితులను మేము అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు... ఇంతలా సహాయం అందిస్తున్న కొందరు రాజకీయ లబ్దికోసం కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారు అనీ ఇలాంటి ఏన్ని అసత్య ప్రచారాలు చేసిన ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని ప్రతిపక్షాలు ఎన్ని చెప్పిన వాళ్ళని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు అని అయన అన్నారు.. వరద బాధితులకు న్యాయం చెయ్యాలనే ఉద్దేశంతో నిన్న మండల పార్టీ ఆధ్వర్యంలో తాడేపల్లి క్యాప్ ఆఫీస్ లో రాజనగరం పార్లమెంట్ సభ్యులు ఉభయగోదావరి జిల్లాల సమన్వయ కర్త మిథున్ రెడ్డిని కలవడం జరిగింది అని ప్రభుత్వం స్పందించింది కనుకనే ఈరోజు బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం వారి ఖాతాలో జమ అయ్యింది అనీ ఆయన అన్నారు... జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల ప్రభుతం అని సంక్షేమ ప్రభుత్వం అని



ఆడవారికి అన్ని విధాలు అండగా ఉండే ప్రభుత్వం అని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాండ్ర రాజేష్, దాచారం ఎంపీటీసీ సోడే సాధు, నాయకులూ రావు వినోద్, కుచర్లపాటి కృష్ణమ్ రాజు, చిన్న నర్సింహ రాజు, సోషల్ మీడియా మండల కన్వీనర్ మల్లేలా చంటి నాయుడు, సూర్ల రాము, గుమ్మల సత్యనారాయణ, గుమ్మల ఆచయ్య, రాయల నాగేశ్వర్రావు, గుమ్మల సాంబయ్య, కంపేలా మహేష్ కుచర్లపాటి నాగరాజు, కుక్కునూరు ప్రసాద్, నిలాల మనోజ్, కోమాల్లా పవన్ మరియు నాయకులూ కార్య,కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడాకారులకు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే గాదరి

**క్రీడాకారులకు 30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసిన కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి....**



**శుభ తెలంగాణ :** అడ్డగూడూరు మండలానికి చెందిన కబడ్డీ క్రీడాకారులు నిలేష్, శ్రీకాంత్, ప్రసన్న ముగ్గురు డబ్ల్యూ.కె.ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీలో ఎంపిక కావడంతో ఈనెల 30న మధ్యప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై వెళ్ళడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం మండల నాయకులు తెలియపరచగానే వెంటనే స్పందించిన తుంగతుర్తి శాసనసభ్యుడు డా.గాదరి కిశోర్ కుమార్ క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు తెలంగాణ తరుపున కబడ్డీ ఆడబోతున్న క్రీడాకారులకు తనవంతుగా ఒక్కొక్కరికి ?10వేల రూపాయల చొప్పున ముగ్గురు క్రీడాకారులకు ?30,000/-ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించడంతో నేడు అడ్డగూడూర్ మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మరియు యంపిపి దర్శనాల అంజయ్య,పూలపెల్లి జనార్దన్ రెడ్డిల చేతుల మీదుగా ఎంపికైన క్రీడాకారులకు ఒక్కొక్కరి పదివేల చొప్పున అందజేయడం జరిగింది.

అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.... క్రీడలలో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, విజయం సాధించి రాష్టానికి,మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయంగా నిలవాలని అన్నారు. విధ్యార్థులు ఆటలతో పాటు చదువులలో కూడా రాణించాలని అన్నారు.ఈకార్యక్రమంలో మండల కో ఆప్షన్ రాష్ట్ర కార్యదర్శి మాథాను ఆంథోనీ,పట్టణశాఖ అధ్యక్షుడు నాగులపెల్లి దేవగిరి,బిఆర్ఎస్ మండల యువ నాయకుడు పరమేష్ గూడెపు, బిఆర్ఎస్వి తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్,బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పయ్యావుల రమేష్, బిఆర్ఎస్ నాయకుడు బాలెంల విద్యాసాగర్, పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు గూడెపు నరేష్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకుడు బాలెంల అవినాష్,బొడ్డుగూడెం ఉప సర్పంచ్ చుక్క బాబు,బిఆర్ఎస్ మండల నాయకులు బాలెంల అయోధ్య, మందుల కిరణ్,మేకల ప్రవీణ్,వార్డు మెంబర్లు దాసరి బాలరాజు,పూజారి సైదులు,నాగరాజు, నాయకులు గూడెపు పరమేష్,బాలెంల నరేష్,వరిగడ్డి లోకేష్,బాలెంల మల్లేష్,పనికెర సూర్యకుమార్,ప్రభు, నర్సింహ, యాదగిరి,బాబురావు,దామోదర్ యువకులు,కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటన నిందితులను వెంటనే ఉరితీయాలి

**బిజెపి ప్రభుత్వం లో దేశంలో గోవులకు ఉన్న రక్షణ మహిళలకు లేదు**

**మణిపూర్ ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలి**

**మణిపూర్ ఘటన అత్యంత బాధాకరం**

**అల్లర్లను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం**

**ఇబ్రహీంపట్నం,జూలై 25 శుభ తెలంగాణ :**సిపిఎం పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మణిపూర్ నిందితులను శిక్షించాలని నాగార్జునసాగర్ రహదారిపై అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శులకు సభ్యులు మధుసదన్ రెడ్డి , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ మణిపూర్ లో గిరిజన మహిళలను బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు 79 రోజులుగా హత్యలు అత్యాచారాలు దాడులు దౌర్జన్యాలు చేస్తూ బయటి ప్రపంచానికి తెలియకుండా నెట్వొరకును బంధు చేసి మహిళల పైన ఘోరమైన అగత్యాలు ప్రపంచం తల దించుకునేలా చేయడం జరిగింది.ఇంతటి ఘోరానికి పాల్పడిన దుండగులను వెంటనే ఉరి తీసి రాష్ట్ర ముఖ్యమంత్రి ని ఉత్తరపు చేసిజైల్లో పెట్టాలి. బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లు భారత మాతకు జై అంటునే మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన దిగ్భాంతి కలిగిస్తుందని అన్నారు.దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఆ రాష్ట్రంలో మహిళల పట్ల జరుగుతున్న అరచకాలను అక్కడి బీజేపీ ప్రభుత్వం అడ్డుకోలేకపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేసి, శాంతిని నెలకొల్పాలని కోరారు. గత మూడు రోజులుగా పార్లమెంట్ లో ప్రతిపక్షాలు గొంతెత్తి అరుస్తున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బిజెపి ప్రభుత్వంలో గోవులకు ఉన్నంత రక్షణ మహిళలకు లేదు.ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ స్పందించి మణిపూపూర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని అన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రిని ఈ ఘటన పై స్పందించమని అడగగా ఇలాంటి ఘటనలో 100 జరిగాయని చెప్పిన ముఖ్యమంత్రి అక్కడ ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు. తనకు ముఖ్యమంత్రి హెూదాకు అర్హత లేదు వెంటనే ఆ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.దేశాన్ని రక్షించే సైనికుడి కుటుంబాని రక్షణ లేదు ఇలాంటి దుర్మార్గమైన పాలన భారతదేశంలో కొనసాగుతుందని అన్నారు దేశాన్ని కంటికి రెప్పలాగా కాపాడే సైనికుడు కుటుంబానికి రక్షణ ఇవ్వలేని కేంద్ర బీజేపీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలి. ఈ కార్యక్రమంలో మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీమన్నారాయణ,ధర్మన్న గూడ సర్పంచ్ భాషయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ రాజీనామా

- **పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు నచ్చక నైతికబాధ్యతతో రాజీనామా**
- **పంచాయతీ నిధులు రాక వార్డును అభివృద్ధి చేయలేకపోయాను**
- **ప్రభుత్వ మొండివైఖరితో ఇచ్చిన హామీలు నెరవేర్చలేక రాజీనామా**



**ఇబ్రహీంపట్నం,జూలై25 శుభ తెలంగాణ :** యాచారం మండలం, యాచారం గ్రామ పంచాయతీ 5వ వార్డు సభ్యుడు మహ్మద్ గౌస్ తన పదవికి రాజీనామా చేశారు.రాజీనామా లేఖను ఎంపిడిఓ విజయలక్ష్మి కి అందజేశారు.ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులు తమ వేతనాలు పెంచాలని గత కొన్ని రోజులుగా సమ్మె కొనసాగిస్తున్నారు. పంచాయతీ కార్మికుల సమ్మెతో గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్థంగా మారింది. వర్షాకాలంలో చెత్తా, చెదారం పేరుకు పోవడం, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు వున్నాయి. ఇప్పటికే వీధులు శుభ్రంగా లేకపోవడం, సమయానికి త్రాగునీరు సరఫరా చేయకపోవడంతో ప్రజల ముందుకు వెళ్ళలేకపోతున్నాను. గత 4 ఏళ్ళుగా ప్రభుత్వ మొండివైఖరితో గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకలేక పోయాను. పంచాయతీ నిధులు రాక వార్డును అభివృద్ధి చేయలేకపోయినాను. ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం చేయలేనకపోయననే,పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు నచ్చక అందుకు బాధ్యత వాహిస్తూ తన వార్డు పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

# ఘనంగా సంకల్పం ట్రస్ట్ నిర్మాత మర్రి నందకిషోర్ జన్మదిన వేడుకలు



**శుభ తెలంగాణ :** మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో సంకల్పం ట్రస్ట్ నిర్మాత మర్రి నందకిషార్ గారి జన్మదినం సందర్భంగా బస్వాపూర్ గ్రామంలోని యుపిఎస్ స్కూల్ లో చదువుతున్న విద్యార్దులకు సంకల్పం ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ వారు సంకల్పం ట్రస్ట్ ద్వారా చేస్తున్న విద్యార్దుల ఫీజులు కట్టడం గానీ రోడ్డు పక్కన ఉండే వారికి దుప్పట్ల పంపిణీ లాంటి పనులను చూసి వారి పట్ల ఆకర్షితులై చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం చంద్రమోహన్ విజయ్ భాస్కర్,ట్రస్టు సభ్యులు మధు,రాజేష్ ప్రశాంత్ పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com